VEGA
JEWELLERS
దివిలోనైనా... భువిలోనైనా.. వేగ తోడుంటే
వివాహం వైభోగం అవుతుంది.
ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | USA
follow us vegajewellers

# కలం కౌంటర్

KALAM COUNTER TELUGU DAILY

తెలుగు దినపత్రిక

సంపుటి : 10 సంచిక : 129

పేజీలు : 4 వెల రూ.4/-

Circulated by : Krishna, Guntur, Prakasam, Nellore, West Godavari, Khammam, Hyderabad, Chittor

శుక్రవారం 16 అక్టోబర్ 2026



## మాజీ రాష్ట్రపతి కలాం కు నివాళి



**అమరావతి,కలంకౌంటర్ :** మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

## కలాం ఆశయాలతో వికసిత భారత్ నిర్మాణానికి కృషి చేయాలి

–ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్



**విజయవాడ,కలంకౌంటర్ :** భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్య, విజ్ఞానం, క్రమశిక్షణ, దేశభక్తి విలువలతో ముందుకు సాగుతూ వికసిత భారతదేశ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఏపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ పిలుపునిచ్చారు. రైట్ కంప్యూటర్స్, అబ్దుల్ కలాం చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విజయవాడ భవానీపురంలోని హెచ్ఓ కన్వెన్షన్‌లో గురువారం డాక్టర్ అబ్దుల్ కలాం 95వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పీవీఎన్ మాధవ్ కలాం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి ఆయన అందించిన సేవలను, శాస్త్ర సాంకేతిక రంగంలో సాధించిన విజయాలను, యువతకు అందించిన స్ఫూర్తిదాయక సందేశాలను స్మరించుకున్నారు.

**యువతే దేశానికి గొప్ప సంపద..** ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర మైనారిటీ మోర్చా అధ్యక్షుడు సయ్యద్ బాషా మాట్లాడుతూ యువత దేశానికి గొప్ప సంపద అని కలాం భావించేవారని తెలిపారు. విద్యార్థులు పెద్ద కలలు కనాలని, వాటిని సాకారం చేసుకునేందుకు నిరంతరం శ్రమించాలని ఆయన ప్రోత్సహించారని పేర్కొన్నారు. విద్య, విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని యువత దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. బీజేపీ జాతీయ మైనారిటీ మోర్చా సోషల్ మీడియా కో–కన్వీనర్ జస్వంత్ జైన్ మాట్లాడుతూ.. డాక్టర్ అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. కలాం కలలుగన్న అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. యువత తమ ప్రతిభ, జ్ఞానాన్ని దేశ ప్రగతికి వినియోగించాలని సూచించారు. కలాం ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లవచ్చని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, రాష్ట్ర మీడియా కన్వీనర్ కిలారు దిలీప్, జంపని నిజాముద్దీన్ బాబా, ఎన్టీఆర్ జిల్లా మైనారిటీ మోర్చా ఇన్‌చార్జి దుర్భసుల హుస్సేన్, జిల్లా మైనారిటీ మోర్చా అధ్యక్షుడు మీరావలి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ మాగుంటకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపి సుధీర్



**ఒంగోలు,కలంకౌంటర్ :** ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డి ని ఆయన కార్యాలయం లో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గెలాక్సీ గ్రానైట్ ఓనర్ అసోసియేషన్ అధ్యక్షులు శిద్దా సుధీర్ కుమార్

## కన్యకా పరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్ర మహోత్సవాలు



లలితా త్రిపుర సుందరిగా దర్శనమిచ్చిన పార్వతి దేవి



సంతాన లక్ష్మిగా దర్శనమిచ్చిన కన్యకా పరమేశ్వరి దేవి

**మచిలీపట్నం,కలంకౌంటర్ :** స్థానిక కన్యకా పరమేశ్వరి దేవాలయంలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్ర మహోత్సవాలలో భాగంగా ఐదవ రోజు గురువారం నగరేశ్వర స్వామికి మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, పార్వతీదేవి, కన్యకా పరమేశ్వరి అమ్మవార్లకు కుంకుమార్చనలు జరిగాయి. ఉదయం 108 మంది ముత్తైదువుల పూజ జరిగింది. రాత్రి పాదర్తి సోదరీమణులు వారి శిష్య బృందం నిర్వహించిన సాంప్రదాయం వచ్చే వైభవం భక్తులను రంగింపజేసింది. శ్రీ పార్వతి దేవిని శ్రీ లలిత త్రిపుర సుందరి దేవిగా, కన్యకా పరమేశ్వరి దేవిని సంతాన లక్ష్మి దేవిగా అలంకరించారు. ఆలయ పాలకవర్గ అధ్యక్ష కార్యదర్శులు మామిడి మురళీకృష్ణ, మోటమర్రి వెంకట బాబా ప్రసాద్, సామా వెంకటలక్ష్మి కాంతారావు, ఉడత్తు శ్రీనివాసరావు, బైసాని హయగ్రీవ రావు అన్ని ఏర్పాట్లు చేశారు.

# జాతీయ సరస్ మేళా లో రాష్ట్రపతి, ముఖ్యమంత్రి, గవర్నర్














**విజయవాడ,కలంకౌంటర్ :** విజయవాడలో జాతీయ సరస్ మేళా–2026లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ , కేంద్రమంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్ , రామ్మోహన్ నాయుడు,పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. ముందుగా సరస్ మేళా ప్రాంగణం వద్ద రాష్ట్రపతికి గవర్నర్, సీఎం, కేంద్రమంత్రులు స్వాగతం పలికారు. అనంతరం జాతీయ సరస్ మేళా కార్యక్రమాన్ని రాష్ట్రపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ రాష్ట్రాలకు చెందిన డ్వాక్రా మహిళలతో రాష్ట్రపతి, సీఎం గ్రూప్ ఫోటో దిగారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి రాష్ట్రపతి, సీఎం ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.















# గిద్దలూరులో వేడెక్కిన స్థానిక రాజకీయం..

- అభ్యర్థుల ఎంపికలో తలమునకులవుతున్న టిడిపి, వైసిపి......
- గతంలో ఇచ్చిన హామీలను గుర్తు చేస్తున్న ఆశావహులు......






మార్తాల సుబ్బారెడ్డి...



కటికె యోగానంద



అంబవరం శ్రీనివాసరెడ్డి



భూపని కాశయ్య



మొర్రి తిరుపతమ్మ

**(ఎస్ .వి.కృష్ణారావు, కలం కౌంటర్ పొలిటికల్ డెస్క్)**

గిద్దలూరు నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికలకు అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ ప్రారంభం కావడంతో రాజకీయం వేడెక్కింది. గత రెండు రోజుల నుంచి విస్తృతంగా సంప్రదింపులు జరుపుతున్న ఒక అభ్యర్థిని కూడా ప్రకటించకపోవడం పరిస్థితికి అద్దం పడుతుంది ప్రధానంగా గిద్దలూరు మండలంలో ఎంపీపీ అభ్యర్థుల ఎంపికలు తీవ్ర తర్జనభర్జనలు జరుగుతున్నాయి గతంలో స్పష్టమైన హామీ మేరకే తాను అప్పటి అధికార పార్టీ వైసీపీ నుండి టిడిపిలోకి మారినట్లు ఎంపీపీ టికెట్లు ఆశిస్తున్న మాజీ జెడ్పిటిసి బుడత మధుసూదన్ రావు అంటున్నట్లు తెలిసింది. బీసీ కమ్యూనిటీలో బలమైన యాదవ సామాజిక వర్గానికి చెందిన తనకు ఇచ్చిన హామీ మేరకు టికెట్ కేటాయించాలని పార్టీపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలిసింది. టిడిపి నుండి ప్రస్తుతం మండల పార్టీ అధ్యక్షుడిగా ఉన్న మార్తాల సుబ్బారెడ్డి తనకు టికెట్ కేటాయించాలని పట్టుబట్టినట్లు తెలిసింది. ఒకటి రెండు రోజుల్లో మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నాయకులను కూర్చోబెట్టి మెజారిటీ తీర్మానం మేరకు టికెట్ కేటాయించినట్లు విశ్వసనీయ సమాచారం.

**రాచర్ల మండలంలో ఎంపీపీ టికెట్ కోసం యోగానంద, అంబవరం శ్రీనివాసరెడ్డిల మధ్య తీవ్ర పోటీ:** రాచర్ల మండలంలో ఎంపీపీ టికెట్ కోసం తెలుగుదేశం పార్టీలో పోటీ తీవ్రమైంది. ప్రస్తుతం మండల పార్టీ అధ్యక్షుడు కటిక యోగానంద, ఒంగోలు పార్లమెంటరీ పార్టీ కోశాధికారి వరం శ్రీనివాసరెడ్డిల మధ్య పోటీ తీవ్రమైంది. కటిక యోగానంద గత ఐదు సంవత్సరాలుగా టిడిపి మండల పార్టీ అధ్యక్షుడిగా పార్టీకి సేవలు అందించడంతోపాటు ప్రతిపక్ష పార్టీల నుండి తీవ్రమైన ఒత్తిడిలను ఇబ్బందులను ఎదుర్కొని పార్టీలో కొనసాగుతున్నారు. గతంలో పలు సందర్భాలలో అవకాశం వచ్చినప్పుడు ఎంపీపీ టికెట్టు నీదేనంటూ పార్టీ అధినేతలు ఇచ్చిన హామీలను గుర్తు చేస్తున్నట్లు తెలిసింది. తాజాగా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం రాచర్ల మండల గ్రామ పంచాయతీ ల నాయకుల అభిప్రాయ సేకరణలో 90% నాయకులు కటిక యోగానంద అభ్యర్థిత్వాన్ని బలపరిచినట్లు తెలిసింది. అవసరమైతే తాము చందాలు వేసుకొని అయినా సరే ఎన్నికల సమరాన్ని ఎదుర్కోగలమని పరిశీలకు స్పష్టం చేసినట్లు తెలిసింది. మరోవైపు అంబవరం శ్రీనివాసరెడ్డి రాచర్ల మండలానికి చెందిన పాలక వీడు గ్రామపంచాయతీకి చెంది ఉండటం ఈ ప్రాదేశిక నియోజకవర్గం నుండి జనరల్ అభ్యర్థిగా పోటీ సులభతరం కావడంతో ఎంపీపీ తనకే ఇవ్వాలంటూ పట్టుబట్టారు. గత సార్వత్రిక ఎన్నికల నుండి ఎమ్మెల్యే అశోక్ రెడ్డికి అనుచరుడుగా, ఆర్థికంగా బలమైన వ్యక్తి కావడంతో ఎంపిపి టికెట్ కేటాయింపు జటిలంగా మారింది. జడ్పిటిసి ఎంపిక ప్రక్రియలో సైతం ఇదే విధమైన సందిగ్ధత కొనసాగుతుంది. యాదవ సామాజిక వర్గానికి చెందిన మొర్రి.తిరుపతమ్మ రాచర్ల మండల జడ్పిటిసి పదవిని ఆశిస్తున్నారు. రాచర్ల మండలంలోని యడవల్లి గ్రామానికి చెందిన మొర్రి. తిరుపతమ్మ యశ్వంత్ ఎడ్యుకేషనల్ సొసైటీ స్థాపించి సొసైటీ అధ్యక్షురాలుగా ఎన్నో సామాజిక కార్యక్రమాలు చేస్తున్నారు. గిద్దలూరు నియోజకవర్గంలో ఎక్కువ జనాభా గల యాదవ సామాజిక వర్గానికి చెంది గతంలో మండల పదవికి పోటీ చేయాలని ప్రయత్నం చేయడం జరిగింది. ఈసారి తనకు అవకాశం కల్పిస్తే పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నానని ఆశాభవాన్ని వ్యక్తం చేసింది. గ్రామస్థాయి నాయకుల సహకారం, ఆర్థికంగా బలమైన వ్యక్తి కావడంతో ఉందని ఎమ్మెల్యే అశోక్ రెడ్డి అవకాశం కల్పిస్తే పోటీ చేస్తానని ఆశాభవాన్ని వ్యక్తం చేశారు. అన్నం పల్లి గ్రామపంచాయతీకి చెందిన భూపని కాశయ్య జెడ్పిటిసి టికెట్టును ఆశిస్తున్నారు. రాజకీయరంగంలో సుదీర్ఘ అనుభవం, మండలంలో బలమైన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కావడం తెలుగుదేశం పార్టీకి అత్యంత విధేయుడుగా ఉన్న తనకు టికెట్ కేటాయించాలని కోరుతున్నారు...

## లలిత త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన దుర్గామాత



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు కోవూరు రోడ్డు నందు ఉన్న శ్రీ దుర్గ అమ్మవారి ఆలయంలో గురువారం ఐదవ రోజు అమ్మవారు లలితా త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు కోవూరు మాధవరావు స్వామి అమ్మవారిని కన్నులు పండుగ అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## మార్కాపురం మున్సిపల్ ఎన్నికల నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ పంకజ్ కుమార్ మీనా..



**మార్కాపురం,కలంకౌంటర్ :** మార్కాపురం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేయనున్న నామినేషన్ కేంద్రాన్ని గురువారం జిల్లా కలెక్టర్ విజయసునీత, ఎస్పీ పంకజ్ కుమార్ మీనా లు పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణకు అవసరమైన స్టేషనరీ, రిజిస్టర్లు, రికార్డులను సిద్ధం చేసుకోవాలని సిబ్బందికి సూచించారు. అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల నామినేషన్ ప్రక్రియను నిబంధనల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. నామినేషన్ కేంద్రం వద్ద పటిష్టమైన పోలీసు భద్రత ఏర్పాటు చేస్తున్నట్లు ఎస్పీ పంకజ్ కుమార్ మీనా తెలిపారు. కేంద్రం వద్ద రద్దీ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అభ్యర్థులు, వారి ప్రతినిధుల రాకపోకలపై ఎన్నికల నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ఎన్నికల విధుల్లో అధికారులు, సిబ్బంది సమన్వయంతో అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతిభద్రతలను పర్యవేక్షించాలని సూచన పరిశీలనలో పాల్గొన్న జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, ఓఎస్డీ నవజ్యోతి మిశ్రా ఐపీఎస్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# భక్తజన సందోహంతో ఇంద్రకీలాద్రి

## సమన్వయంతో సౌకర్యవంతమైన దర్శనం







**ఇంద్రకీలాద్రి,కలంకౌంటర్ :** శరన్నవరాత్రి ఉత్సవాల నేపథ్యంలో ఇంద్రకీలాద్రిపై శ్రీ కనకదుర్గమ్మవారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. శ్రీ లలితా త్రిపురసుందరీదేవి అలంకారంలో అమ్మవారిని దర్శించుకునేందుకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక సందడిని సంతరించుకున్నాయి. పెరుగుతున్న రద్దీకి అనుగుణంగా దర్శన క్యూలైన్ల నిర్వహణ, భద్రత, తాగునీరు, పారిశుధ్యం, వైద్య సహాయం వంటి అంశాలపై వివిధ ప్రభుత్వ శాఖలు సమన్వయంతో సేవలందిస్తున్నాయి.

**సామాన్య భక్తుల దర్శనానికి ప్రాధాన్యం...** ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీశ, దేవస్థానం కార్యనిర్వహణాధికారి వీ.కె. శీనా నాయక్, దేవస్థానం పాలకమండలి ఛైర్మన్ బొర్రా గాంధీ నేతృత్వంలో దర్శన ఏర్పాట్లు, భక్తుల సౌకర్యాల నిర్వహణకు ప్రాధాన్యం ఇస్తున్నారు. జిల్లా యంత్రాంగం, దేవాదాయశాఖ, దేవస్థానం సిబ్బంది పరస్పర సమన్వయంతో భక్తులకు సాధ్యమైనంత సౌకర్యవంతంగా దర్శనం కల్పించేందుకు చర్యలు చేపడుతున్నారు.

**ఏఐతో రద్దీపై నిఘా.. పోలీసుల అప్రమత్తత..** నగర పోలీస్ కమిషనర్ ఎస్.వి. రాజశేఖరబాబు పర్యవేక్షణలో పోలీసు శాఖ భద్రతా ఏర్పాట్లను పటిష్ఠం చేసింది. కృత్రిమ మేధస్సు ఆధారిత రద్దీ విశ్లేషణ, సీసీ కెమెరాలు, డ్రోన్లు, కమాండ్ కంట్రోల్ వ్యవస్థల సహాయంతో భక్తుల రాకపోకలను పర్యవేక్షించే ఏర్పాట్లు చేశారు. రద్దీ పెరిగే ప్రాంతాల్లో సిబ్బందిని అప్రమత్తం చేయడం, వాహనాల రాకపోకలను నియంత్రించడం, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించడం ఈ వ్యవస్థల ప్రధాన ఉద్దేశం.

## దుర్గమ్మను దర్శించుకున్న కేంద్ర సహాయ మంత్రి



**విజయవాడ,కలంకౌంటర్ :** ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ కనకదుర్గమ్మవారిని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దేవస్థానం అధికారులు మంత్రికి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి దర్శనం కల్పించారు. వేదాశీర్వచనం అందించి, అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు.

## పట్టు వస్త్రాలు సమర్పించిన శ్రీశైలం దేవస్థానం





**ఇంద్రకీలాద్రి,కలంకౌంటర్ :** దసరా ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీ శైలం దేవస్థానం నుండి చైర్మన్ రమేష్ నాయుడు, ఈవో శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మధ్యాహ్నం శ్రీ కనకదుర్గమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. శ్రీ శైలం ఆలయ బృందానికి విజయవాడ ఆలయం చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో వికె శీనా నాయక్ స్వాగతం పలికి శ్రీ అమ్మ వారి దర్శనం, ఆశీర్వచనం, ప్రసాదం, చిత్రపటం అందజేశారు.

## అమ్మవారికి రూ. 75 లక్షల విలువైన స్వర్ణ కిరీటం బహూకరణ

- 494 గ్రాముల బంగారు కిరీటం సమర్పించిన శ్రీకాకుళం దాతలు



**ఇంద్రకీలాద్రి,కలంకౌంటర్ :** శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో అత్యంత వైభవంగా జరుగుతున్న దసరా శరన్నవరాత్రి మహోత్సవాల వేళ ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన జగన్మాత శ్రీ కనకదుర్గ అమ్మవారికి గురువారం ఉదయం విశేష స్వర్ణ కానుక సమకూరింది. శ్రీకాకుళం పట్టణానికి చెందిన భక్తులు కూర్మినాయుడు, పద్మావతమ్మ దంపతుల కుమారుడు కె. దుర్గా శ్రీనివాస్ అమ్మవారికి సుమారు రూ. 75 లక్షల విలువైన దివ్య స్వర్ణ కిరీటాన్ని భక్తిప్రపత్తులతో సమర్పించారు. ఎరుపు, నీలం, తెలుపు, పచ్చ రాళ్లతో సర్వాంగసుందరంగా తీర్చిదిద్దిన 494 గ్రాముల బరువు గల ఈ నవరత్న ఖచిత బంగారు కిరీటాన్ని దాతలు ఆలయ అధికారులకు అందజేశారు. ఆలయ కార్యనిర్వహణాధికారివి.కె. శీనా నాయక్, దసరా చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ వి. త్రినాథరావు సంయుక్తంగా ఈ కానుకను స్వీకరించారు. అనంతరం దాత కుటుంబ సభ్యులకు అంతరాలయంలో శ్రీ అమ్మవారి ప్రత్యేక దర్శనం కల్పించారు. దర్శనానంతరం వేద పండితులు వారికి వేదాశీర్వచనం పలకగా, అధికారులు శ్రీ అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదాలను అందజేసి సత్కరించారు.





విజయవాడకు చెందిన మోడ్రన్ కన్స్ట్రక్షన్స్ ఇన్ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పంగులూరి శేషగిరిరావు, సునీత దంపతులు శ్రీ కనకదుర్గ అమ్మవారికి 15 లక్షల 50 వేల రూపాయల విలువైన (బంగారపు పాదుకలు, బంగారపు పళ్ళెము మరియు వెండి పాదుకలు 2, వెండి పళ్ళెములు 2) శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానం ఈవో వికె శీనా నాయక్ మరియు చైర్మన్ బొర్రా రాధాకృష్ణ అందజేసారు. దాతలకు శ్రీ అమ్మవారి దర్శనం, ఆశీర్వచనం, ప్రసాదాలు, చిత్రపటం అందించారు

–ఇంద్రకీలాద్రి,కలంకౌంటర్ :

## భక్తుల సేవలో.. కలెక్టర్ నిరంతర పర్యవేక్షణ..





## మార్కాపురం జిల్లాలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు జిల్లా యంత్రాంగం సిద్ధం: కలెక్టర్ ఎం. విజయ సునీత



**మార్కాపురం,కలంకౌంటర్ :** మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి మున్సిపాలిటీల్లో ఎన్నికల ప్రక్రియ. పొదిలి మినహా జిల్లాలోని మూడు మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ ఎం. విజయసునీత తెలిపారు. మూడు మున్సిపాలిటీల పరిధిలో 100 వార్డులు.. 163 పోలింగ్ కేంద్రాలు. అక్టోబర్ 16, 17, 18 తేదీల్లోఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల నామినేషన్ల దాఖలుకు అవకాశం. అక్టోబర్ 19న నామినేషన్ల పరిశీలన. అక్టోబర్ 21 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు. అక్టోబర్ 21న తుది అభ్యర్థుల జాబితా ఖరారు అక్టోబర్ 28న పోలింగ్.. అదే రోజు ఓట్ల లెక్కింపు ఎన్నికల సిబ్బందికి ఇప్పటికే శిక్షణ పూర్తిచేసినట్లు తెలిపారు. సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు.సమస్యాత్మక కేంద్రాల్లో పోలీసు బందోబస్తు.. వెబ్‌కాస్టింగ్, సీసీ కెమెరాల ఏర్పాటు ఎన్నికల కోడ్ అమలుకు ఫ్లయింగ్ స్క్వాడ్లు, ఎస్ఎస్‌టీ బృందాల ఏర్పాటు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని రాజకీయ పార్టీలు తప్పనిసరిగా పాటించాలి ఓటర్లు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు వేసేలా చర్యలు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహిస్తామని కలెక్టర్ విజయ సునీత తెలిపారు. మీడియా సమావేశంలో పాల్గొన్న ఎస్పీ పంకజ్ కుమార్ మీనా, జాయింట్ కలెక్టర్ పి. శ్రీనివాసులు, ఓఎస్డీ నవజ్యోతి మిశ్రా, డీఆర్ఓ శ్రీదేవి, ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చిన శ్రీ వాసవి మాత





**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరు పొట్టి శ్రీరాములు బజారు నందు ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ఆలయ అధ్యక్షులు కోట వెంకట నరసింహ ఆధ్వర్యంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఎంతో వైభవంగా నిర్వహిస్తున్నారు. గురువారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు భక్తులకు రాజరాజేశ్వరి దేవి అవతారంలో దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు సోలారాజస్వామి అమ్మవారిని కన్నుల పండుగగా అలంకరించి ప్రత్యేక పూజలు, అమ్మవారి మూలమంత్ర హోమం నిర్వహించారు. నగరేశ్వర స్వామికి అభిషేకం జరిగింది. బొగ్గవరపు శ్రీనివాసరావు ధర్మపత్ని శ్రీలక్ష్మి కుమారుడు సాయి వెంకటేష్, ధర్మపత్ని సాత్విక, కొత్త రాధాకృష్ణయ్య కుమారుడు సోమేశ్వరరావు ధర్మపత్ని శ్రీదేవి ఉభయ దాతలుగా వ్యవహరించారు. విజయలక్ష్మి టెక్స్టైల్స్ వారు అమ్మవారికి పట్టుచీర సమర్పించారు. స్టూడెంట్స్ బ్యాగ్స్ వారు భక్తులకు బహుమతి అందజేశారు. మహిళా భక్తులు లలితా సహస్రనామ పారాయణం ఆలపించారు. విచ్చేసిన భక్తులకు తీర్థప్రసాదాలు అన్న ప్రసాద వినియోగం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## గృహప్రవేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు,కలంకౌంటర్ :** మండలం అనంతసాగరం గ్రామంలో... గ్రామ టిడిపి అధ్యక్షుడు బైరపునేని రమణయ్య గృహప్రవేశ కార్యక్రమంలో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. కందుకూరు మండల టిడిపి అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, పట్టణ టిడిపి అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, రూరల్ మాజీ అధ్యక్షుడు నార్నే రోశయ్య, మండలంలోని పలువురు నాయకులు హాజరయ్యారు.

## పంచకట్టు వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి



**కందుకూరు,కలంకౌంటర్ :** కందుకూరులోని తిరుమల ఫంక్షన్ హాల్ గురువారం వలేటివారి పాలెం మండలం శాఖవరం గ్రామానికి చెందిన వడ్లమూడి రాంబాబు, మాలతి దంపతుల కుమారుడు వెంకట రేవంత్ విఘ్నేష్ పంచెకట్టు వేడుకలకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హాజరయ్యారు.పట్టణ టిడిపి అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీ నరసింహం, జనిగర్ల నాగరాజు, పార్టీ నాయకులు నార్నే రోశయ్య, వంకాయలపాటి మాల్యాద్రి, కాకుమాని హర్ష, సోంపల్లి మనోహర్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## మాగుంటకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఇంటూరి







**ఒంగోలు,కలంకౌంటర్ :** పార్లమెంటు సభ్యులు శ్రీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి పుట్టినరోజు సందర్భంగా.... కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు , ఒంగోలులోని ఎంపీ కార్యాలయంలో కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. వలేటివారిపాలెం మండల టిడిపి అధ్యక్షుడు మాదాల లక్ష్మీనరసింహం, క్లస్టర్ ఇంచార్జ్ కాకుమాని హర్ష, పార్టీ నాయకులు కోరుకొండ అంజిబాబు, మూసా, లింగాబత్తిన మాల్యాద్రి, మట్టిగుంట శ్రీను తదితరులు ఎంపీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## 5వేలు డిపాజిట్ కడితే భోగినేని సరోజనమ్మ ఏసీ ఫంక్షన్ హాల్ ఇవ్వబడును



**కందుకూరు, కలంకౌంటర్ :** ప్రముఖ ఎన్నారై ఉలవపాడు వాసి భోగినేని జానకి రామానాయుడు వారి భార్య రాధిక ఉలవపాడు మండలం చాగొల్లు గ్రామంలో సొంత నిధులతో భోగినేని సరోజినమ్మ ఫంక్షన్ హాల్ ని నిర్మించారు.వారు అమెరికాలో ఉండటం వలన పాత్రికేయుల సమావేశానికి భోగినేని చెంచు రామానాయుడు, ఎం ఎస్ ఎస్ చారిటబుల్ ట్రస్ట్ అధినేత మాదాల మనోజ్ కుమార్ హాజరయ్యారు. మనోజ్ మాట్లాడుతూ జానకి రామానాయుడు కందుకూరు, కావలి నియోజకవర్గం పరిసర ప్రాంత మధ్యతరగతి,దిగువ మధ్య తరగతి,పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా సర్వీస్ చేయాలని సేవా దృక్పథంతో ఈ ఫంక్షన్ హాల్ ని నిర్మించారు అని కుల,మత,ప్రాంత భేదాలు ఏమీ లేవని అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగపరుచుకోవాలని కొనియాడారు.ఫంక్షన్ హాల్ బుకింగ్ కొరకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్:9391144797

# ఆధ్యాత్మిక సేవకుడికి శుభాకాంక్షలు









**మచిలీపట్నం,కలంకౌంటర్ :** శ్రీ రామ లింగేశ్వర స్వామి దేవస్థానం మాజీ చైర్మన్, అపర కర్మల సత్రం చైర్మన్ దేసు సుబ్రహ్మణ్యశ్వరరావు జన్మదినోత్సవం సందర్బంగా పలువురు ప్రముఖులు,మిత్రబృందం శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు.శ్రీ లక్ష్మీ నృసింహ సోమయాజీ వైశ్య సమాజం తరపున తుమ్మలపల్లి శ్రీనివాస్, యండూరి శ్రీను,జయవరపు ప్రసాద్, పొట్టూరి కిరణ్, తాడేపల్లి ప్రసాద్,పొట్టా మల్లి, కశేతేటి శ్రీధర్, కలం కౌంటర్ దినపత్రిక రవికుమార్ తదితరులు శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు.

## భారతరత్న అబ్దుల్ కలాంకు ఘన నివాళి...





**గిద్దలూరు,కలంకౌంటర్ :** భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త, భారతరత్న డా ఏ.పి.జె. అబ్దుల్ కలాం 95వ జయంతి మరియు ప్రపంచ విద్యా ర్థుల దినోత్సవాన్ని పురస్క రించుకుని గిద్దలూరు శాఖా గ్రంథాలయంలో అబ్దుల్ కలాం చిత్ర పటానికి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డా అబ్దుల్ కలాం దేశానికి అందించిన సేవలను, విద్యార్థుల అభ్యున్నతికి చేసిన కృషిని స్మరించుకున్నారు. విద్యార్థులు గొప్ప కలలు కని, కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని స్ఫూర్తిదాయక సందేశాలను గుర్తుచేశారు. కాలి"ఈ కార్యక్రమానికి 50 మంది బాలబాలికలకు పెన్ను,పుస్తకం,పెన్సిల్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి జాగృతి మిత్ర మండలి క్లబ్ అధ్యక్షులు ఆర్యన్ నాదెళ్ళ వంశీ కృష్ణ, గ్రంధపాలకురాలు ప్రసన్న లక్ష్మీ, పలువురు పాల్గొన్నారు.

## స్వర్గీయ డాక్టర్ నీలిశెట్టి ప్రభాకర్ నాయుడు చిత్రపటానికి నివాళులర్పించిన రాజ్యసభ సభ్యులు బీద




**కావలి,కలంకౌంటర్ :** పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు నిస్వార్థ వైద్య సేవలు అందించి ప్రజా వైద్యుడిగా ప్రజల హృదయాల్లో నిలిచిన మాజీ మున్సిపల్ చైర్మన్ స్వర్గీయ డాక్టర్ నీలిశెట్టి ప్రభాకర్ నాయుడు సేవలు ఎనలేనివని రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్ రావు యాదవ్ కొనియాడారు. ఇటీవల కన్నుమూసిన డాక్టర్ నీలిశెట్టి ప్రభాకర్ నాయుడుఉత్తర క్రియలు (సంతాప సభ) పట్టణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజ్యసభ సభ్యులు డాక్టర్ బీద మస్తాన్ రావు యాదవ్ హాజరై, ప్రభాకర్ నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసిఘనంగానివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సంతాప కార్యక్రమంలో బీద జ్యోతి, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ మలిశెట్టి వెంకటేశ్వర్లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) చైర్మన్ పోతుగంటి అలేఖ్య, పెన్నా డెల్టా వైస్ చైర్మన్, టీడీపీ సీనియర్ నాయకులు మన్నవ రవిచంద్ర, శ్రీహరి నాయుడు, గాదంశెట్టి వేణుగోపాల్, మాజీ కౌన్సిలర్ కూరపాటి శ్రీనివాసులు, మాజీ సర్పంచ్ బాలకృష్ణ, చలపతిరావు, మంచాల ప్రసాద్, జనిగర్ల మనోహర్, ఖలీల్, మాలాద్రి నాయుడు తదితరులు పాల్గొని డాక్టర్ ప్రభాకర్ నాయుడు చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.










OWNER, PUBLISHER AND EDITOR BY : CH.VASAVIDEVI, PRINTED AT : SANAM VENKATA RAJASEKAR ARUNODAYA NOTE BOOK MANUFACTURERS PVT LMT, 33-5-9, 3RD FLOOR, PAPAIAH STREET, SEETHARAMPURAM, VIJAYAWADA, KRISHNA , AP - 520002. PRGI NO. APTEL/2016/69464. CELL 9346935672.